ప్రజల మాట ప్రగతి బాట

సికింద్రాబాద్ నియోజకవర్గం



చాయ్ తాగండి, కారుకు ఓటేయండి: చాయ్ అమ్ముతున్న పద్మారావు గౌడ్



పాన్‌షాపు నిర్వాహకుడిని ఓటు అభ్యర్థిస్తున్న పద్మారావు గౌడ్



కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలకు సూచిస్తున్న పద్మారావు గౌడ్



పద్మారావు గౌడ్‌ను గజమాలతో సత్కరిస్తున్న పార్టీశ్రేణులు

# శ్రమించాం..అభివృద్ధి చేశాం

## ఎన్నికల ప్రచారంలో పద్మారావు గౌడ్

- అడ్డగుట్ట రూపాన్ని మార్చిన ఘనత మాదే
- పద్మారావుకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన స్థానికులు



అడ్డగుట్టలో ప్రజలకు నమస్కరించి ఓటు అభ్యర్థిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఉప మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, కార్పొరేటర్, పార్టీ నాయకులు

అడ్డగుట్ట, నవంబర్ 3 : అడ్డగుట్ట రూపాన్ని మార్చిన ఘనత తమదేనని, పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో రోజు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్‌తో కలిసి డివిజన్‌లోని తుకారాంగేట్ రియో పాయింట్ హోటల్, బుద్ధానగర్, లోహియనగర్, బోయ బస్తీ, మొండిబండ నగర్, మరాఠా బస్తీ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకే ఓటేయాలని కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పద్మారావు పాదయాత్రకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ... అడ్డగుట్టలో మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఎల్లవేళల ప్రజల మధ్యనే ఉంటూ అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా అడ్డగుట్ట, లోహియ నగర్ ప్రాంతానికి చెందిన మహిళలు, యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పద్మారావు గౌడ్ వారిని శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి, కార్పొరేటర్లు లింగాని ప్రసన్న లక్ష్మి, రాసూరి సునీత, బీఆర్ఎస్ యువ నేతలు కిశోర్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, కిరణ్ గౌడ్, త్రినేత్ర గౌడ్, నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్(పెద్దన్న), పార్టీశ్రేణులు నక్కమధు, మనోహర్, సత్తయ్య గౌడ్, మధు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అమర్, ఎల్లయ్య, మెట్టుగూడ నాయకులు కృష్ణ, అఫ్రోజ్ ఖాన్, ప్రకాష్, గోవిందన్, లడ్డూ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



అవ్వా..మీకు పింఛన్.. మాకు ఓటు: వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న పద్మారావు గౌడ్

## అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసిన అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 3: బౌద్ధనగర్ డివిజన్‌లో అనుమతి లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. మెయిన్ రోడ్డు పక్కన, రైల్వే ట్రాక్ పక్కన బఫర్ జోన్‌లో అనుమతి లేకుండా సెల్లార్ తవ్వుతుండడంతో ఆ స్థలాన్ని సీజ్ చేసినట్లు సికింద్రాబాద్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రజిత తెలిపారు. అనుమతి లేకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తానా ప్రపంచ శాంతి సద్భావన యాత్ర కరపత్రం ఆవిష్కరణ

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 3: తానా సహకారంతో ప్రముఖ కవి, శతకకారుడు చిగురుమళ్ల శ్రీనివాస్ రెండేళ్ల పాటు నిర్వహించనున్న 'శాంతి సద్భావన యాత్ర'ను విజయవంతం చేయాలని ఓయూ తెలుగు విభాగం మాజీ హెడ్, సీనియర్ ప్రొఫెసర్ సూర్యాధనంజయ పిలుపునిచ్చారు. ఈ యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సూర్యధనంజయ మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి జరుగనున్న ఈ యాత్ర ప్రపంచంలోని వంద దేశాల్లో కొనసాగనుందని చెప్పారు. వందకు పైగా తెలుగు సంఘాలు ఈ మహా అక్షర యజ్ఞానికి సహకారాన్ని అందిస్తున్నారని వివరించారు. ఆఫ్రికా ఖండంలోని బోట్స్‌వానా దేశంలో ప్రారంభమయ్యే 'వందే విశ్వమాతరమ్' పేరుతో నిర్వహించనున్న ఈ యాత్ర ప్రపంచ సాహిత్య చరిత్రలో అపూర్వమైన ఘట్టమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు కాశిం, సాగి కమలాకరశర్మ, డాక్టర్ ఏలె విజయలక్ష్మి, డాక్టర్ ఎస్. రఘు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన



నామాలగుండులో ఇంటింటా ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న బీఎల్ఓలు

సికింద్రాబాద్,నవంబర్3: 2023 ఎన్నికల సంగ్రామంలో అధికారులు సైతం ఇంటింటికీ వెళ్తూ ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు.మీ అమూల్యమైన ఓటును వేయాలని ఓటర్లను కోరుతున్నారు.ఈక్రమంలో మునుపెన్నడూ లేని విధంగా గడపగడపకు సర్వేలు నిర్వహిస్తున్నారు.ముఖ్యంగా ప్రౌడ్ టు బీ ఓటర్ అనే నినాదం ఉన్న స్టిక్కర్లు సర్వే చేసిన ఇంటికి అతికిస్తున్నారు.ఓటరు లిస్టు ఆధారంగా ఆయా ఇండ్లల్లో ఓటర్లను కలుసుకుని ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌పై కూడా అవగాహన కల్పిస్తున్నారు. దీనిద్వారా ఓటును చెక్ చేసుకోవాలని సూచిస్తున్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,56,555 మంది ఓటర్లు ఉన్నారు. 220పోలింగ్ బూతులను అధికారులు కేటాయించారు.అందులో భాగంగానే ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అధికారులు ఓటర్లకు ఓటుపై అవగాహన కల్పిస్తున్నారు.



నా ఓటు నీకే బిడ్డా..! వృద్ధురాలికి కరపత్రాన్ని అందజేసి బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి గురించి వివరిస్తున్న పద్మారావు గౌడ్



మహిళలకు కరపత్రాన్ని అందజేస్తున్న పద్మారావు గౌడ్ తనయుడు కిశోర్ గౌడ్



అరటిపండ్లు అమ్ముకునే మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్, పార్టీశ్రేణులు



## భారీగా చేరికలు

అడ్డగుట్ట, లోహియ నగర్ ప్రాంతానికి చెందిన మహిళలు, యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న పద్మారావుగౌడ్